ది పర్ఫెక్ట్ వైఫ్

"ఏమిటండీ ఇవన్నీ" అన్నది మా ఆవిడ నేను తెచ్చిన ఆ చిత్రపటాలన్నింటిని ఉద్దేశించి. "ఇన్ని బొమ్మల పుస్తకాలు ఎక్కడివండీ—అబ్బ! అట్టలమీద అతికించారేం ఇన్ని". అన్నది మళ్ళీ.

"తెచ్చాను నీకోసం-చూడు ఎంతచక్కని బొమ్మలో!!

"ఇవన్నీ కొన్నారా ఏమిటి కొంపతీసి".

"అఁహాఁ."

"ఆఁ - కొనే ఉంటారు. మిమ్ములను ఎవరో టోపీవేశారు, ఇవేం బొమ్మలండీ !"

"ఏం" ?

"సరే ఏం జెప్పేది. ఎందుకూ పనికిరానివన్నీ మీకు అంటగట్టినట్లున్నారు. చూడండీ మీరు చూసే కొన్నారా ఇవన్నీ! అయ్యయ్యో! తలకు మాసినవాడు ఎవరండీ మిమ్ములను అన్యాయం చేసిందీ ?

"చాల్లే - ఇక ఊరుకో. నీకు వాటిసంగతి ఏం తెలుసునని మాట్లాడుతున్నావు ? అవన్నీ గొప్పప్రసిద్ధులైన చిత్రకారులు గీసిన పటాలు. కొంటే ... ఒక్కొక్కటి రెండువందల రూపాయల ఖరీదు ఉంటుంది. మన బాపిరాజుగారిని అడి

ప్రతిమనూ, సనేమిరా ఇవ్వనంటే వేధించి, ఇవన్నీ తెచ్చాను నీకు చూపిద్దామని.

ఇది ప్రఫుల్లచంద్ర ముఖర్జీ వ్రాసింది. ఆ స్త్రీ ఒక విరహిణి. వియోగం వలన ప్రియాగమనానికై నిరీక్షిస్తున్నది.

ప్రొద్దస్తమానమూ ఊరిమీదతిరిగి సాయంత్రానికి కొంపకు చేరేసరికి ప్రియురాలు, ఇల్లాగ భర్తకై నిరీక్షిస్తుంటే...... ...ఎంత ఆనందంగా ఉంటుందో ఊహించు. నేను వచ్చేసరికి నీవు ఇల్లాగ ఉండరాదూ? ఇదేమంత కష్టమైనపని అయినా కాదు. తెల్లనిచీర కట్టుకొని, తలలో పూలు అర్ధచంద్రాకారంగా చుట్టుకొని. ఆ ఉన్న ఆభరణాలు, గడియారం గొలుసో, కాసులపేరో, కాచికాయగుండ్లో, మెళ్ళో వేసుకొని విరహ బాధతో ఉన్న ముఖంతో కనబడుతూ. నీ గడ్డం పట్టుకొని బ్రతిమలాడుతున్నానూ.

అయితే ఆకనబడటం ఈ బొమ్మలో ఉన్నమాదిరిగా కనబడాలె. మాను. ఈ "నిరీక్షణము" నీవుకూడా మంచి-చాపపైన వయ్యారంగా ఈ పోజులోకూర్చొని గడ్డంక్రింద చెయ్యిపెట్టుకొని మన గవాక్షంలోనుంచి చూస్తుండు."

"ఏం చూస్తుండమంటారు? వీధిలో వాళ్ళనా?"

"అదే తెలివితక్కువ. అప్పుడు నీ చూపులు విచిత్రంగా ఉండాలె. దగ్గరవున్న వస్తువులను చూస్తున్నట్లు ఉండరాదు. దూరాన ఎక్కడో స్వప్నలోకంలో ఉన్న ఒక దివ్య దృశ్యాన్ని గమనిస్తున్నటుండి కళ్ళు నిమీలితంగా వుండాలె.

ఆ కూర్చున్నపుడు నీ శరీరంకూడా చక్కని వంపులతో లావణ్యాన్ని వర్షిస్తూ నిరీక్షణభావానికి అనుగుణ్యంగా భవిష్యత్తులోనికి సాగినట్లు ఉండాలె. విన్నావా ?" "ఆహా వింటూనేఉన్నా బాగానే...ఉంది మీరు చెప్పింది"

అల్లాగే పిల్లలకు పాలుఇస్తున్నప్పుడు ఈ "పట్టితల్లి" అన్న బొమ్మలోమాదిరిగా మాతృత్వము మూర్తీభవించిన రూపులో, దృక్కులలో మాతృప్రేమ ఒలికిస్తూ కనబడాలె. తెలిసిందా !"

పిల్లలకు పాలీయటం తెలియదండీ నాకర్మంకాలిపోతే ?" అని అంటూ తొలిగిపోయిన పమిటను సవరించుకొంది.

"పాలీయటం తెలియటం కాదు. ఆమాదిరి భావాన్ని వ్యక్తపరుస్తూ కనపడటంలోఉంది అందమంతా" అన్నాను. పళ్లు బిగించి విసుక్కుంటూ.

"సరేలెండి. ఇదేమిటండీ. ఇందులో పిల్లతో తల్లీ ఉన్నారూ?" అని అంటూ మా పసిదాన్ని దగ్గరకు తీసుకొని ముద్దాడింది.

"అది చాలాగొప్ప పిక్చర్. ప్రసిద్ధుడైన బెంగాలు చిత్రకారుడు దీనిని వ్రాశాడు. దీనికి "ది లైట్ ఆఫ్ ది హోమ్." అని పేరు. నీవు పిల్లలకు జెడవేసి బొట్టుపెడుతున్నపుడు ఈ చిత్రంలోని పద్ధతిని అనుకరించవలసి ఉంటుంది. చూడు. ఇందులో ఆమె ఎంతమనోహరంగాఉందో. చుక్కల మధ్య చంద్రుడిలాగ ప్రకాశిస్తున్నది. !!"

"అయిదుగురుపిల్లల తల్లిని నే నింకేం ప్రకాశిస్తానులెండి!" అన్నది. ఆవిడ అయిదు అనేమాటను నొక్కి ఉచ్చరిస్తూ.

"అల్లా అనటానికి ఏమాత్రం వీల్లేదు. జహంగీరు చక్రవర్తి బహుసంతానవతియైన తనభార్యను నూర్ మహల్ అని పిలిచాడు. ఏంఫరవాలేదు. నీవు ప్రయత్నిస్తే ఇట్లాగ ఉంటావు. కొంచెం శ్రద్ధ కావాలె అంతే."

"సరేలెండి ఈ బొమ్మలన్నీ ఈ మోస్తరేనా? ఇంకా ఏమన్నా మంచివి ఉన్నాయా?"

"అంటే!! ఈ బొమ్మలన్నీ మంచివికాదనేనా నీ అభిప్రాయం?"

"అందుకనే నాకు కోపంవచ్చేది. ఇప్పుడు నేను ఇవన్నీ మంచివి కాదన్నానా?

"పోనీ, పాపం, మీరు ఏదో ఉత్సాహంగా చెబుతున్నారు గదా అని తీరికగా కూర్చొని, శ్రద్ధగా వింటూన్నందుకా ఈ మాటలు?"

"కాదులే విను. ఈ బొమ్మచూడు. ఇది రతీదేవి చిత్రము అద్భుతంగా ఉంది."

"నిజమేనండి. ఈ బొమ్మమట్టుకు చాలాబాగుంది. ఆచేతులు సన్నగిల్లి వంకరపోయినై అన్నమాటేకాని."

"వంకరపోవటంకాదే పిచ్చి[illegible] సన్నగా ఉండటం సౌందర్యానికి లక్షణం[illegible]గుంది ఈ బొమ్మ ఏమంటావు?

"నాలుగూ పెట్టుకుంటే నేనూ అట్లాగే ఉంటా."

"ఉండమనేవాళ్ళేరీ. ఆ మూపులు చూడూ. ఆయా కోపాలూ. ఆ సిగ్గు, ఆ నమ్రతా, ఆ లావణ్యమూ, అంతా అద్భుతంగా ఉంది. శయ్యామందిరంలోకి వచ్చినప్పుడు నువ్వు కూడా ఇటువంటి భావాలను వ్యక్తపరిస్తే సజీవమైన చిత్రాన్ని జూచి నేను ధన్యుణ్ణి అవుతాను." అన్నాను నేను కళ్ళు తేలేసి గుటకలు మింగుతూ.

"అయితే నుదురుకు శయ్యామందిరం ఏదీ ?"

"అవ్వో, కుంటిప్రశ్నలు. అందంఅంతా ఆ మూపులలోనూ ఆ భావప్రకటనలోనూ ఉందిగాని, శయ్యామందిరంలో ఉందా ఏమిటి ?"

"సరేలెండి - ఇంకా చాలా బొమ్మలున్నయ్యో." అని అంటూ ఆవలించి రెండుచిటికలు వేసింది ఆవిడ.

"ఈ బొమ్మలన్నీ నీవు జాగ్రత్తగా పరీక్షించు. నాట్యం జేటప్పుడు, పడుకున్నపుడు, కూర్చున్నపుడు ఎట్లా ఉంటే అందమో, ఆ చూపులు, ఆ హస్తవిన్యాసాలూ, ఆ భంగిమలూ, అవన్నీ చూపిస్తూఉన్న అజంతాచిత్రాలు తెచ్చాను. నిలుచున్నప్పుడు సాధారణంగా ఇట్లా నిలుచుంటే అందము."

"ఇట్లాగా, ఇట్లాకడుపులో నొప్పితో బాధపడుతున్నట్లుగానా ?".

"పిచ్చి మొద్దువు నీకేం తెలుస్తుంది? అది అద్భుతమైన పోజు. ఆ భంగిమాన్ని త్రిభంగి అంటారు. నాట్యంజేటప్పుడు ఇల్లా

చెయ్యి ఎత్తిచూపాలి. ఈ హస్తాన్ని మృగశీర్షకమంటారు. ఎందుకని? ఎట్లా? అన్న ప్రశ్నలకు ఈ హస్తము ప్రసిద్ధం."

"అలాగే...నాకూ తెలియక అడుగుతాను.....ఎందు కండీ, ఇవన్నీ? మనం మామూలుగా నిలుచున్నట్లు నిలుచుంటే ఏమి?"

"అంతా విని, మళ్ళీ ఆ ప్రశ్న వేశావు? మామూలుపద్ధతిలో అందం లేదు."

"ఇందులో...... ?"

"గొప్ప అందము, లావణ్యము ఉంది."

"ఓహో తెలియకే అడిగాను లెండి!"

"చెప్పుతున్నాగా విను. పోని నన్ను సంతోషపెట్టడానికైనా ఇట్లా చెయ్యి."

"చేస్తానులెండి!

"చేశావా నేను అదృష్టవంతుడినే! నాయిల్లు ఒక చిత్రశాల అవుతుంది. తప్పకుండా అవుతుంది. సజీవచిత్రములతో కూడిన చిత్రశాల అవుతుంది!! తప్పకుండా అవుతుంది. ఈచిత్రాలను అనుకరిస్తావా?"

"అనుకరిస్తానులెండి పోనీ మీకంత సరదాగా ఉంటే. అయితే మీతో మాట్లాడుతున్నప్పుడుమాత్రమే. ఇంకెవరితో నైనా మాట్లాడుతున్నప్పుడుమట్టుకు ఈ చిలిపిచేష్టలు నేను చెయ్యను సుమండీ."

కాంతం నాఅభిలాషలన్నీ విని ఆమోదించినట్లు కనపడి,

సాధ్యమైనంతవరకు ప్రయత్నిస్తాననికూడా వాచా అన్నది. ఇంకేం కావాలె నాకు ? నేను పరమానందభరితుడ్ని అయినాను.

అంతేకాదు. నిరంతరంగా, పూర్తిగా, అమందానందకందళిత హృదయారవిందుడ్ని అయినాను. అతిశయోక్తి ఇందులో ఏమీ లేదు. అంతపనీ జరిగింది.

అమిత సంతోషం గలిగి, ఆవిడ పనుందని వంటయింట్లోకి వెడితే, వెంటబడి వెళ్లి అన్నంపెట్టేటప్పుడు "ది యంగ్ హోస్టెస్" బొమ్మను అనుకరించమనీ, మాట్లాడుతూ నిలుచున్నప్పుడు "దిపర్‌ఫెక్ట్ వైఫ్" బొమ్మనూ అనుకరించమనీ చెప్పి, ఇరవైనాలుగు హస్తజాతులూ, ముద్రావిశేషాలూ ఆవిడకు చూపించాను. వివిధాలంకారాలతో అలంకరించుకొని భర్తనుసంతోషపెట్టడమే పరమావధిగా నిర్మించుకోవటం, సనాతన మతధర్మసమ్మతమని, కామసూత్రాలు అచ్చుపుస్తకం కాంతానికి చూపి, ఎంతో నచ్చజెప్పాను.

ఆ మరునాడే నేజెప్పినవిషయాలు ఆచరణంలో పెట్టబడటానికి నిర్ణీతమైంది. కాంతంకూడా సమ్మతించింది.

సాయంత్రం ఇంటికి వస్తూన్నాను...

ఈపాటికి కాంతం ఏ పోజులో వుంటుందా అని సందేహం కలిగింది. తప్పకుండా నిరీక్షణలో ఉండవచ్చునని తోచింది. ఆ సాయంత్రం చాలా రమణీయంగా కూడా ఉంది. అల్లా అనుకొని ఉవ్విళ్లూరిపోయినాను. గుటకలు మింగాను. కళ్లు తేలేసి,

భావనాకాశాంతర్భాగాన, ఒక దివ్యదృశ్యాన్ని మనశ్చక్షువుతో చూడగలిగాను. స్వర్గానికి పోతూన్న జీవివలె సంతోషంతో తూలిపోయినాను. తనువు పులకరించింది. తేలికనై, మేఘపుతు నకలాగా గాలిలో తేలుతూ ఇంటికి వచ్చాను.

తలుపు వేసివుంది ! ! !

కిటికీలోనుంచి చూశాను దడదడ కొట్టుకుంటోన్న గుండెతో

"లేదు... ఆమె నా వాక్షింపక్కలేదు .... నిరీక్షిస్తూ లేదు ! ! "

పోనీ, యింట్లో పిల్లలమధ్య చక్కనిచుక్కలాగ కూర్చుని "ద లైట్ ఆఫ్ దహోమ్" పద్ధతిలో ఉందా

లేదు మహాప్రభూ, లేదు ! ! !

రతీదేవిలాగ ఉండవలసిన సమయంకాదది.

ఇంక మరి ఏపద్ధతిలో ఉందీ ?

ఏం చెప్పేది ! ఆవిడపద్ధతి ఆవిడదే నిలువునా నీరైపోయినాను

తెల్బోయిల్లి,

"తెల్లచీరైనా కట్టుకోలేదేం?" అన్నాను ఆర్చుకుపోయినపె దవులను నాలికతో తడిజేస్తూ.

"బోగందాన్నిటండీ, ప్రొద్దుగూకేసరికి చీర సింగారించు కొని వీధిలో నిలవటానికి ? అన్నది, అదేదో ఒకరకం స్వరం లో. అది ఏమిస్వరమోగాని నాహృదయంలోమాత్రం తకిట థోం - థోం. తకిట - కిట - థోం.ధధికిట -తకిట - థోం - తకిట - థోం అని మృదంగనినాదం బయలుదేరింది."

"ఊరికే నేనూ... నీకూ... చెప్పిబోధించిన ప... ప... పద్ధతులన్నీ... ఇప్పుడు నీవు ఏ పద్ధతిలో ఉన్నట్లు" అన్నాను గుండెలమీద చెయ్యి అదిమిపెట్టి."

"ఏ పద్ధతీ ఏమీ లేదు - మీ పద్ధతే! మీరంతా అనేది పిచ్చితనమూ" అన్నది. అసలే నా అవస్థను అంతా ఉదాసీన భావంతో చూసేసింది.

కాసేపు అట్లాగే నిలబడ్డాను. నోట మాటా లేదు. కంట చూపూ లేదు.

ఆలోచనా ధూమ సముద్రంలో ఊపిరాడక క్షణంసేపు కొట్టుకొని తెప్పరిల్లి,

"చక్కగా అలంకరించుకోనైనా లేదేం"- అన్నాను

"ఏమి అలంకరించుకోనేది ? మీరు పెట్టిన ఏడువారాలసొమ్ములున్నాయి గనుకనా ? అట్లా దొడ్లోకి రండి- మాట్లాడుకుందాం సరదాగా. చెయ్యి ఊరుకోలేదు." అన్నది.

నేను పడుతున్న అవస్థ ఆమెకు ఈషణ్మాత్రంకూడా తెలిసినట్లు కనపడలేదు. లేక తెలిసికూడా నా అవస్థను ఉన్మాదవిశేషం క్రింద జమకట్టి, సౌందర్యాన్ని గురించినాకు గల భావాలను తృణీకరిస్తున్నదేమో నాకు తెలియదు. పైగా దొడ్లోకి వెళ్లి సరదాగా మాట్లాడాలట !

కూలబడిపోయినాను కుర్చీలో నారాయణ స్మరణచేస్తూ. "ఇప్పుడేం చేయాలి" అన్నది, పెద్ద ? అయిపోయింది. ఆలోచించాలని ప్రయత్నించాను. కాని అదేమిచిత్రమో కాని నాతల

మొన్నటిదాకా. గ్రీకుకథల్లో చెప్పినట్లుగా, ఇనపముద్ద అయి పోయింది.

అరగంట గడిచిన తరువాత మెల్లగా, జలాశయంలో, చిరుగాలికి జనిస్తున్న చిరుఅలలలాగ, రెండుమూడు ఆలోచనలు తట్టినవి. మొదటిది ఆమెనుకోప్పడితే లాభంలేదన్న విషయం. కోప్పడి సాధించేది ఏమీ ఉండదు ఇది.

రెండవ ఆలోచన, ఆమెను బ్రతిమిలాడితే ఏమన్నా లాభం ఉంటుందా అన్న సందేహం. ఇదివరలో నేను బ్రతిమిలాడగలిగినంత బ్రతిమిలాడాను. ఇంక అటువంటి పనివలన ప్రయోజనంలేదని తోచింది.

కుర్చీలోనుంచి లేచి హాల్లోకి వెళ్లి - ఆమెవంక తేరిపార జూచి, పొంగివస్తున్న దుఃఖాన్ని ఆపుకొని "ఆజుట్టుముడి ఏమిటి ? అట్లా ఉన్నది ! !" అన్నాను. వేణీబంధాలను చిత్ర విచిత్ర రీతులలో చూపిస్తున్న ఒకటి కృష్ణా పత్రికలో ప్రచురించారు. దాన్ని సంపాదించి ఆవిడకు ఇచ్చాను. అందులో చూపెట్టిన పద్ధతులలో వేణీబంధాలను సవరించుకోమని ఇదివరలో చాలాకాలాన్నుంచి చెపుతూవున్నాను.

"నీకేం ఇది బాగుండలేదా" అన్నది తన జడచుట్టును ముద్దుపెడ్తూ నిమురుతున్నట్లు నిమురుతూ ...... ఇంకేం అనేది ? కూలింది హిమాలయపర్వతం కూలింది. దభేలున కూలింది ! !

నేనో.........?

విచారవేదనా దోదూయమాన మానసుడనై శుష్యదోష్ఠుడనై, నిదాఘ శుష్కపత్త్రంబువోలె అనార్ద్రీభూతుడనై అంతః ప్రవిష్ట నయనుండనై

ప్రభాత శశికళా పాండుముఖచ్ఛాయుండనై

వికీర్ణ ప్రహ్వ కేశపాశుడనై

దభీలున మళ్ళీ కుర్చీలో కూలబడ్డాను. ఆ జుట్టుముడి చూస్తేనేకాని నా నిస్పృహకు కారణం తెలియదు.

ఆమెను... నేను... అప్పుడు... చూచినప్పుడు... ఉన్న రూపం ... చూస్తేగాని నాదీనావస్థను మీరు మనోవీధిలో చిత్రించలేరు ! !

కట్టుకొన్నది.......................బీరాకు రంగు చీర... చేతిలో.....................తోముతున్న కంచు దుక్క చెంబు చేతినిండా...............చింతపండు.

మొఖాన......కాసేడబ్బంత కుంకుమబొట్టు మొత్తం ......పరమ ఎంకమ్మస్వరూపం. ఇక జుట్టుముడి సంగతి !!!

ఆ బొమ్మల్లో చూపిన పద్ధతులలో ఒకటీ ఆవిడకు నచ్చలేదు కామాలు. ఆపద్ధతులఛాయకే పోలేదు

కొండీ చుట్టఅయినా కాదు అది !

పోసీ ముచ్చట ముడి అయినా కాదు !

నడినెత్తికి శిఖరంలాగ జడచుట్ట నచ్చేటట్లు చుట్టబడిన పరమ అసహ్యాపు దరిద్రపుగొట్టు ముడి అది !

దాని ఆకారాన్ని బట్టి, దానికి మాకొంపలో ఇదివర

లోనే చేయబడిన నామకరణం పిడక చుట్ట.

నేను కూర్చున్న చోటునుంచి లేవలేదు. అల్లాగే కూర్చు న్నాను నా కుర్చీలో. కళ్ళుమూతలు పడ్డాయి. వళ్ళు నీరసించి పోయింది. ఆ నిస్పృహాలోనుంచి నిద్రాలోకంలోకి మెల్లగా జారాను.

ఏమిటి నేను అప్పుడు స్వప్నావస్థలో చూస్తున్నది ?

ఒక పెద్ద పిడకచుట్ట.

తరువాత రెండు.

జతలు జతలుగా పిడకచుట్టలు.

మూడు మూడు.

నాలుగు నాలుగు.

అయిదు అయిదు.

గుంపులు గుంపులు.

తండాలు తండాలుగా, ఒక పిడకచుట్టలసేన మా కొంపను ముట్టడి వేస్తున్నది.

లోకంలో ఉన్న పిడక చుట్టలన్నీ వచ్చేస్తున్నాయి.

కాంతం అన్నానికి పిలవటంవల్ల కళ్ళుతెరవ సంభవించింది. కళ్ళు నలుపుకొని లేచి ముఖం, కాళ్ళు కడుక్కొని, మడిగట్టుకొని భోజనానికి కూర్చున్నాను.

కాంతం ముఖం మామూలు సౌందర్యంతో విలాసంగానే ఉన్నది. కాని వెనకవైపున ఉన్న జుట్టముడిని చూడటానికైనా బలంలేనంత భీరువునైపోయినాను నేను నా హృద

మానంలో పుట్టిన సౌందర్యతృష్ణకు తృప్తికలగక పోవటం మూలాన, జన్మించిన తాపంతో, కుంగి కృశించిపోతూ, భోజనం పూర్తిచేశాను.

నా గదిలోనికి వెళ్లాను. అదే నేను చదువుకొనే గది. అదే నా పడకగది కూడాను. రతీదేవి బొమ్మ గుండె నిండుకొని, ఉంటున్న సౌందర్యాన్ని చూచి ముగ్ధుడనైపోతూ, ఆ బొమ్మ వ్యక్తపరుస్తున్న భావాలనూ ఊహిస్తూ, సౌందర్యాన్ని ఉపాసిస్తూ కూర్చున్నాను. ఎంతసేపు అల్లా కూర్చున్నానో తెలియలేదు.

చివరకు మా ఆవిడ రాక నాధ్యానానికి భంగం కలిగించింది. ముక్కుతీరులోగాని, పెదవుల కుదిరికలో గాని, కళ్ళ సౌందర్యంలో గాని మూకాంతంలో లోటు నాకు ఏమీ కనిపించలేదు. వస్త్రధారణలో కొంచెం శ్రద్ధ, చూపులలో రవ్వంత తీవ్రత ఉండి, ఆమె హృదయాంతరాళంలో ఉన్న భావాలు ప్రతి అవయవము వ్యక్తపరిచేటట్లు చేస్తే, ఆమె పూర్తిగా రతీదేవి అయిపోను.

నా కోరిక వస్తున్నంచదామె. నా ఆందోళన అర్థంచేసుకోదామె జుట్టుముడిపైనా మూర్ఖదామె.

మంచినీళ్ళ చెంబు బల్లపైన పెట్టినా బల్లకు ఆ కొనను, కుర్చీలో కూర్చున్నది కాంతం.

నేను ఆమె వంక ఒక్క నిమిషం చూచి ఒక్క నిట్టూర్పు విడిచి, మళ్ళీ రతీదేవి చిత్రాన్ని చూస్తూ తలవంచుకున్నాను.

నేను చెప్పినట్లు ఆమె చేసింది కాదని నాకు కోపంగా ఉన్న మాట నిజమే.

ఆమె నెమ్మదిగా అద్దం ముందుకు వెళ్ళి తన జుట్టుముడిని విప్పి మునుపటి రకంగా సవరించి, పైన చక్రాన్ని చామంతి పూలదండ అర్ధచంద్రాకారంగా చుట్టింది. నేను ఇది గమనించి, నవ్వాను. ఆమెకూడా నవ్వింది. నేను ఆమె ముఖం చూడకుండానే, ఆమె నా ముఖం చూడకుండానే, ఈ భేదం జరిగిపోయింది: ఆ అద్దం మాత్రం మధ్యవర్తి రాయబారం జరిపి, రాజీ కుదిర్చింది...

"అయితే నా మాట వినదల్చుకోలేదన్నమాట" అన్నాను. ఆవిడను ఎట్లాగైనా నా కోరికను అనుసరించి ప్రవర్తించేలాగ చేద్దామన్న ఆశతో.

"మీమాట వినకపోతే ఎవరిమాట వింటానండీ? వినక ఏంజేశాను. చెప్పండి?" అన్నది. నమ్రతతో - సంతోషించాను—

"అయితే, ఈ బొమ్మను అనుకరించలేదేం" అన్నాను, రతీ దేవి చిత్రాన్ని చూపిస్తూ.

"అనుకరించాలసిన అవసరంలేదు. నేను అసలు రతీ దేవి లాగనే ఉన్నాను. అంతకంటేకూడా కొంచెం బాగానే ఉన్నానేమో!" అన్నది [illegible] నవ్వి పెట్టి.

[illegible] విశ్వవిద్యాలయ గ్రంథాలయం

"ఆకారంలో రతీ దేవిలాగ నీవు వున్నావు అని నేను ఎట్లా

ఊహించుకో గలను ? ఉందిలోపం నీలో ఆ లోపం ... నీచూపులలో తీవ్రతవల్లా, చక్కని పోజు ఇచ్చి పోగొట్టుకో రాదూ ?"

మీరేం పోజు ఇచ్చారు ? మీరు, ఏం, హస్తాలుపట్టారు ? మీరు ఏ చిత్రాన్ని అనుకరిస్తున్నారు ? అంటే కోపంగాని, ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పండి ?

....

మీరు ఇంటికి రావటంలోనే, రాజువెడలెను అనేపద్ధతిలో హాలులో కాసేపు ఎగిరి దొడ్డోకి రండి. దానితరువాత "ది ఫర్ ఫెక్టు హాజ్ బెండ్" అనే బొమ్మను అనుకరిస్తూ నిలచోండి. సింహతెరాట హస్తం పట్టండి—మీరు అట్లాగ చెయ్యండి. నేనో మీరు చెప్పినట్లు చేస్తాను. ....

....

అదేమిటండీ అల్లాగ తెల్లపోయి చూస్తున్నారు. హస్తాలు మిమ్ములను పట్టమన్నాననా?

....

అయితే ఒకటి. ఏమిచెయ్యకపోయినా, నాకళ్ళకు మీరు మన్మధుడిలాగ కనబడుతున్నారు. అన్నది ఆవిడ నా మెడపైన తనచేతులు వేసి బ్రహ్మాండమైన అర్థాన్ని ఈ మెత్తని మాటలలో మాటు పెట్టింది.

నేను నీకు మన్మధుడిలాగ కనబడుతున్నానూ? అన్నాను నేనూ, దురదపుట్టిన మణికట్టును గడ్డానికేసి రాస్తూ.

"ఎందుకు కాదూ? తప్పకుండా కనపడుతున్నారు"— అన్నది.

"ఎందుకు అంటావు అల్లాగ? నాకింకా తెలివితేటలు పోలేదు. ఈ పొగడటాలు నన్నేమి సంతోషపెట్టవు. తెలుసునా!" అన్నాను గంభీరంగా. అద్దం దగ్గరికి వెళ్ళి లెవెండరుతో తల తుడుచుకొని దువ్వెన్నతో పాపట తీసుకొని, సాధ్యమైనంత అందంగా దువ్వుకొంటూ, ఆవిడ నా వంక చూస్తూ, నా చేష్టలను గమనిస్తూ కొంచెంసేపు నిలబడ్డది. చప్పున వచ్చి నా చేతులోని దువ్వెన లాక్కుని నేను తీసుకొన్న పాపిట చెడిపి ఒకచేత్తో దువ్వెన పట్టుకొని చక్కగా పాపట తీర్చి మళ్ళా దువ్వెన నాచేతి కిచ్చేసింది నవ్వుతూ

నేనూ వెనకా ముందూ చక్కగా దువ్వుకొని, చేత్తో సర్దుకొని, మళ్ళీ దువ్వుకొని, మా కాంతం వంక చూశాను.

"నేనన్నమాట అబద్ధమని ఇప్పటికీ అంటారా" అన్నది మెరుస్తున్న కళ్ళతో ఏదో ఒక కొత్తవస్తువును చూస్తున్నదానిలాగ నావంక చూస్తూ.

"ఆఁ, నీవన్నది వట్టిమాట. ఇవన్నీ బొల్లికబుర్లునాకంత మాత్రం తెలియదనుకొన్నావా" అని గర్జించాను. ముఖానికి హేజలైన్ స్నో కొద్దిగా రాచి అరచేతులతో ముఖాన్ని కలయరుద్దుకొంటూ "ఉన్నారండీ! మీరు నవమన్మధుడిలాగ ఉన్నారంటే నమ్మరేం!—నా కళ్లకు అట్లాగే కనపడుతున్నారు." అన్నది ఆవిడ జవ్వాజి కొంచెం తీసి మెడక్రిందా, వక్షస్థ

లానికీ, పులుముకుంటూ.

నేను అప్పటికి షోనతిమార్చి, పెట్టెలోనుంచి మళ్ళీకూడా తీసుకొని వేసుకొన్నాను. తళతళలాడే బంగారపుగుండీలు పెట్టు కొని కొద్దిగా వాసననూనె మీసాలకు వ్రాసి దువ్వుతున్నాను మెఱుగుకోసం.

“అయితే నేను రతీదేవిలాగ లేనటండీ” అంటూ ఆవిడ కూడా అద్దం దగ్గరకు వచ్చింది.

ఏం చెప్పాలె?

మధ్యవర్తిని అడగాలె, ఏంతగావా అయినా సాహాయ్యం కావాలంటే-

ఇద్దరం ఒకరి పక్కన ఒకరు నిలచుని అద్దాన్ని తీర్పుచెప్ప మన్నాము. క్షణం పట్టింది తీర్పువిచటానికి.

“గిరుక్కున కాంతంవైపు తిరిగి, “వున్నావు. సరిగా రతీ దేవిలాగ ఉన్నావు.” అన్నా నేను నేను ఆవిడమెత్తని బుజా లపైన చేతులు వేశాను. ఆమె నాముంజేతి గుండీలను సవరిస్తూ నిలబడి పోయింది.

ప్రొద్దున తొమ్మిది గంటలకల్లా నేను భోజనంచేసి, జట్కా ను పిలిచి, అందులో పుస్తకాలు పడేశాను. ఇకఎక్కబోతున్నా ను.

“చూడండీ. అమ్మాయి తెస్తున్నది. దబ్బున అందుకోం డి ఆ బొమ్మలు. ఖరీదుగల బొమ్మలు కావాలు. మనకు లా భం కాని పనులు మనం చెయ్యకూడదుకానీ..... అవన్ని తీ

నీకోస్ఫీ అయన కిచ్చేసెయ్యండి." అని చెప్పి పిల్లను గుర్రపుశాల
వైపుకు లాక్కునేసి తలుపు వేసుకొంది.

"పాపిష్ఠ్యమైంది వండి——" అన్నాను.

ఎత్తైన పల్లాలు గల్గిన, దుమ్ముగానుండి, మెకర్లాగ, కాళ్ళల్లో దిగబడే కంకరరాళ్లు ఉన్నటువంటి ఆ రోడ్డుపైన, బండినిడుస్తూ కటకట కష్టం చేస్తూన్నా ఆ జీవితానికే అలవాటుపడి. అంతలోనే ఆనందాన్ని అనుభవించటం నేర్చుకొన్న ఆ గుర్రం మహా హుషారుగా, ఎగురుతూ, సకిలిస్తూ తన యజమాని నోటి ఈలలకు పరవశత్వం పొందుతూ, పరుగెత్తింది.